1 ★ RR(B)/300/4472

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]

Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]

Total No. of Questions : 45 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

**Code No. : 04-L**

**B**

**CCE RR**
**UNREVISED**
**REDUCED SYLLABUS**

Question Paper Serial No. **300**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Repeater)**

ದಿನಾಂಕ : 31. 03. 2023 ] [ Date : 31. 03. 2023

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

**విద్యార్థులకు సాధారణ సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/ మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

[ Turn over

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here

**I.** **కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి :** **6 × 1 = 6**

1. డు, ము, వు లు — ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

   (ఎ) ప్రథమా విభక్తి

   (బి) ద్వితీయా విభక్తి

   (సి) తృతీయా విభక్తి

   (డి) చతుర్థీ విభక్తి

2. అన్న, తమ్ముడు, గురువు, చెల్లెలు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

   (ఎ) అన్న

   (బి) తమ్ముడు

   (సి) గురువు

   (డి) చెల్లెలు

3. ఇరులు — ఇది ఈ గణమగును

(ఎ) భ గణం

(బి) న గణం

(సి) ర గణం

(డి) త గణం

4. రాముడు మంచి బాలుడు — ఇందలి నామవాచక పదము

(ఎ) రాముడు

(బి) మంచి

(సి) బాలుడు

(డి) ఏదికాదు

5. నీలాంబరము — ఇది ఈ సంధియగును

(ఎ) సవర్ణదీర్ఘ సంధి

(బి) గుణ సంధి

(సి) యణాదేశ సంధి

(డి) వృద్ధి సంధి

6. నాల్గు మాసాలు — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్వంద్వ సమాసం

(బి) కర్మధారయ సమాసం

(సి) షష్ఠీతత్పురుష సమాసం

(డి) ద్విగు సమాసం

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **4 × 1 = 4**

7. ఆ, ఈ, ఏ లు : త్రికములు :: య, వ, ర లు : ......................... .

8. శ్రీ : సిరి :: అటవి : ......................... .

9. తక్కువ × ఎక్కువ :: ఏకం × ......................... .

10. ఔదల = తల :: ఉద్యోగం = : ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **7 × 1 = 7**

11. మొట్టమొదటి భారతీయ విమానచోదకుడెవరు ?

12. జ్ఞానపీఠ ప్రశస్తి కంబారగారికి దేనికి లభించింది ?

13. సామెతలలో ఎన్ని వాక్యాలుంటాయి ?

14. తండ్రి మాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ?

15. తిమ్మన ఏ రంగంలో నిపుణుడు ?

16. త్రిజట కలలో రాముడెలా కనిపించాడు ?

17. వజ్రనాభుడు ఎవరిపై దండెత్తాడు ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. రైతుకు అన్నదాత అనే పేరు ఎలా తగివుంది ?

19. త్రిజట వేరొకచోట నిద్రించడానికి గల కారణమేమిటి ?

20. సద్గుణాఢ్యుని స్వభావం ఎలాంటిది ?

21. పాండవాంగన ఎలా బాధపడాలని కర్ణుడు ఆశిస్తాడు ?

[ Turn over

22. కంబార ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ?

23. కల్పన అమెరికాలో ఏయే విశ్వవిద్యాలయములలో చదివింది ?

24. తనను అనుమానించిన రాయలతో వీరమనాయుడు ఏమన్నాడు ?

25. పాండవులు ధృతరాష్ట్రుని ఇంటిలో పెరగడానికి కారణమేమిటి ?

26. సామెతలు ఎన్నిరకాలు ? అవి ఏవి ?

27. 'పెద్దల మాట చద్ది మూట' అని ఎందుకంటారు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6**

28. పింగళి సూరన

29. డా. అంతటి నరసింహం

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3**

30. "ఎక్కడి మంత్ర తంత్రముల వెక్కడి చక్రములేడ పాచికల్"

**VII.** కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి : **1 × 3 = 3**

31. జానకి కోకిలలా అందంగా పాడింది.

**VIII.** కింది సామెతలలో ఒకదానిని వివరించండి : **1 × 3 = 3**

32. తప్పు లెన్నువారు తమ తప్పులెరుగరు.

***లేదా***

చల్లకోసము వచ్చి ముంతదాచగనేలా ?

**IX.** కింది వానికి సందర్భములను వివరించండి : **6 × 3 = 18**

33. వనధి లోపల లంకవడి గూలగంటి.

34. మాటలాడ పనికలిగి వచ్చితిని.

35. వారి క్రప్రియం బేల యొనర్తుము.

36. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

37. అప్పటినుండి తిరోగమనం అన్న మాటకు చోటేలేదు.

38. గుణములే పూజాస్థానములు ప్రభూ.

**X.** **కింది పద్యానికి సారాంశాన్ని రాయండి :** **1 × 4 = 4**

39. ఓహో, కృషీవల! ఓ కష్టజీ

జగముల గాల్చు నీ చండాతపమున

గొడుగు పట్టును నీకు గున్నమా ౦డులు

తలిరు ˋవన ˋచు మలయ మారుతము.

**XI.** **కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** **1 × 4 = 4**

40. చదువదియెంత ................................................

.....................................................................

.....................................................................

............................ పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

***లేదా***

ఆపదలందు ధైర్యగుణ ........................................

.....................................................................

.....................................................................

................................. సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

**XII.** **కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :** **2 × 4 = 8**

41. వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

***లేదా***

ఆవు దూడకు చెప్పిన హితవచనములు ఏవి ?

42. భీమున్ని చంపటానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను తెల్పండి.

***లేదా***

కౌరవులు పాండవుల మధ్య కలహానికి కారణాలే ?

**XIII.** **కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. జున్ను మీద పట్టిన ఒక విధమైన బూజును దెబ్బలకు, గంట్లను, మాన్పటానికి వాడేవారని డా. విట్‌మన్ చెప్పారు. ఆ బూజు ఎందుకు దెబ్బలను మాన్పగలుగుతుందో తెలియదు. కొన్నాళ్ళ తర్వాత పెన్సిలియంను కనుక్కోవటం జరిగింది. జున్ను మీద పట్టిన బూజులో పెన్సిలియం అనే బూజు మొక్క ఉన్నదని తేవింది. కాలిన బొబ్బల మీద తడి టీ ఆకులు వేసి కట్టుకడితే త్వరగా బొబ్బలు తగ్గుతాయని మనందరికి తెలసిందే. టీ ఆకులో బొబ్బలను మాన్పగలిగే టీసీడు

(ఆమ్లం) ఉండటం చేత బొబ్బలు త్వరగా మాన్తాయి. నేడు వాడుక ఉన్న లేపనాలలో టీసీడు (ఆమ్లం) వాడుతున్నారు.

పాడోఫిల్లం హెక్సానోరం, పాడోఫిల్లం పెల్టేటం మొక్కల నుండి తీసిన మందులు కూడ పుట్టు కురుపులను కుదర్చటానికి పనికి వస్తాయని ఈ మధ్యనే స్విస్ ఫార్మాస్యూటికల్ సంస్థ తెలియజేసింది. పాడోఫిల్లం మొక్కనుండి తీసిన ఒక విధమైన జిగురును చర్మంపై మొలిచిన చిన్నచిన్న పులిపిరి కాయలను తీసివేయటానికి వాడుతారు.

ప్రశ్నలు *:*

అ) టీసీకు ఆసీడు (ఆమ్లం) దేనికి వాడతారు ?

ఆ) పాడోఫిల్లం హెక్సానోరం, పాడోఫిల్లం పెల్టేటం మొక్కలనుండి తీసిన మందును ఏయే రోగాలకు వాడతారు ?

**XIV. కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి :** **1 × 5 = 5**

44. మీ ఊరికి బస్సు సౌకర్యం కల్పించమని కోరుతూ రవాణాశాఖాధికారిగారికి ఒక లేఖ వ్రాయుము.

***లేదా***

మీ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలను వివరిస్తూ నీ మిత్రునికి లేఖ రాయండి.

**XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

45. వార్తాపత్రికలు.

***లేదా***

వాతావరణకాలుష్యం – నివారణోపాయాలు.